రూప శ్రీ మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు

విశాలాంధ్ర - విశాఖ: చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమో మొదటి సంవత్సరం చదువుతున్న రూప శ్రీ ఆత్మహత్యపై తక్షణం విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం ఆయన కళాశాలకు వెళ్లి రూప శ్రీ మరణానికి గల కారణాలు రూప శ్రీ స్నేహితులను, ఆమె తండ్రితో మాట్లాడి ఆత్మహత్య గల కారణాలను తెలుసుకున్నారు. రూప శ్రీ మొబైల్ ఫోన్‌ని పోలీసులు తీసుకున్నారని, కానీ ఇప్పటి వరకు రూప శ్రీ మరణానికి గల కారణాలు బయట పెట్టకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని చెప్పారు. కళాశాల అధ్యాపకుడు న్యూడ్ ఫోటోల ద్వారా అమ్మాయిని భయాందోళనలకు గురి చేయడంతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తోందని తెలిపారు. రూప శ్రీకి తక్షణమే న్యాయం చేయాలని కళాశాల భవనం వద్ద నిరసన తెలిపారు. కళాశాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, కళాశాల గుర్తింపు రద్దు చేయాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే భవిష్యత్తులో విద్యార్థులు, తల్లిదండ్రులతో ఆందోళన చేయవలసి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సభ్యులు శేఖర్, సిద్దు, నాగబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు నష్టం కలిగించే జీవోలను రద్దు చేయాలి

ఏఐటీయూసీ నేతలు పడాల రమణ, వామనమూర్తి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో డ్రైవర్‌ల జీవనోపాధికి నష్టం కలిగించే మోటార్ యాక్ట్ చట్టం, జీవోలను రద్దు చేయాలని కోరుతూ ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సమితి (ఏఐటీయూసీ) నేతలు డిమాండ్ చేశారు. విశాఖ జిల్లా ఆటో డ్రైవర్ల విస్తృత సమావేశం సోమవారం ఉదయం ఎంవీపీ కాలనీ కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో పడాల గోవింద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు సమస్యలపై నిరంతరం పోరాడుతున్నది ఏఐటీయూసీ ఎర్రజెండా అని అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్ల పీకలకు ఉరితాడు వేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చేసిన నూతన మోటార్ చట్టాన్ని సవరించాలని, రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవోలు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రమాదాల నివారణ పేరుతో విడుదల చేసిన 8 94 గజిట్ నోటిఫికేషన్ 106(1)(2) చట్టాన్ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21, 31 రద్దు చేయాలని, ఆటో అండ్ మోటార్ వాహనాల మీద పెండింగ్‌లో ఉన్న పోలీస్ ఈ చలనాలు రద్దు చేసి డ్రైవర్లకు జీవనోపాధి కల్పించాలని అన్నారు. ఇప్పటికైనా డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆటో మోటార్ కార్మికుల ఆగ్రహానికి ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేలం శివ, రావి కిష్ణ, అద్దూరి శంకర్, చంటి, యు.శివాజీ, వై.వెంకట్, జి.శ్రీను, ఎన్.మధు రెడ్డి, కొల్లి సన్యాసిరావు, అప్పారావు, శివ పాల్గొన్నారు.

భీమిలి టిక్కెట్ విషయంలో తీవ్ర అన్యాయం: కోరాడ

విశాలాంధ్ర - ఆనందపురం: మహా కూటమిలో భాగంగా భీమిలి నియోజకవర్గం సీటు విషయంలో తీవ్ర అన్యాయం చేసిందని కోరాడ రాజబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నిన్నటి వరకు మీకే టికెట్ ఇస్తామని చెప్పి తీరా శుక్రవారం వేరే వ్యక్తికి ఇవ్వడం చాలా ఆశ్చర్యకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం అనందపురం జంక్షన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల కాలం నుండి పార్టీని భుజంపై వేసుకొని నిర్విరామంగా కష్టపడుతూ వస్తున్నానని అప్పటి ఇన్‌చార్జిలే ఎమ్మెల్యే అభ్యర్థులని అప్పట్లో చంద్రబాబు చెప్పారని కానీ సీట్లు పంపకాల విషయానికి వచ్చేసరికి తనను అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని చెబుతూ తీరా అన్ని సమకూర్చుకొనేసరికి అధిష్టానం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు కనీసం తనతో సంప్రదించకుండా భీమిలి అసెంబ్లీ టికెట్‌ను గంటాకు కేటాయించారని, ఈ నాలుగున్నర సంవత్సరాలు కాలంలో కనీసం తన నియోజకవర్గంలో కనిపించని వ్యక్తి నాన్ లోకల్ వ్యక్తికి ఈరోజు భీమిలిలో సీటు ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని, ఇక్కడ స్థానికులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని అధిష్టానం మరొకసారి పునరా ఆలోచన చేసి సీటు కేటాయిస్తే భీమిలిలో కూటమిలో భాగంగా సీటును గెలిచి చంద్ర బాబు నాయుడుకి బహుమతిగా ఇస్తానని కోరాడ రాజబాబు తెలిపారు.

స్థానిక నాయ కులు కూడా స్థానిక నాయకుడిని కోరుకుం టున్నారని బయట వ్యక్తులకు అవకాశం చాలా తక్కువ అని అందువల్ల సీటు కేటాయింపుపై మరల పునరాలోచన చేయాలని కోరాడ రాజబాబు విజ్ఞప్తి చేశారు. రాజబాబుతో పాటు వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏయూ విద్యార్థులకు పలు సంస్థల్లో ఉద్యోగాలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వ విద్యాలయంకి చెందిన విద్యార్థులకు పలు సంస్థలలో ఉద్యోగాలు లభించాయి. ఈ మేరకు విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభించడం పట్ల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల ఏయూ సౌత్ క్యాంపస్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ (ఐఏఎస్ఈ)లో బిఈడి, ఎంఈడి చదువుతున్న విద్యార్థులకు క్యాంపస్ ఇంట ర్వ్యూలను నిర్వహించారు. ఓక్రిడ్జ్ ఇంటర్నే షనల్ స్కూల్, శ్రీ విశ్వ జూనియర్ కళాశాల, రిషి డిగ్రీ కళాశాల, భాష్యం ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్, నారాయణ విద్య సంస్థలు నిర్వహించిన ఈ నియామక ప్రక్రియకు 200 మంది విద్యార్థులు హాజరవగా 170 మంది విద్యార్థులు ఎంపికై రికార్డు సృష్టించారు. వీరికి అత్యధిక వేతనంగా 6.25 లక్షలు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రతిభతో మెరుగైన వేతనాలతో ఉపాధి అవకాశాలను అందుకోవడం పట్ల వీసీ ప్రసాద రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ తన కార్యాలయంలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, ప్లేస్మెంట్ డైరెక్టర్ వి.ఆర్.రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సైన్స్ టెక్నాలజీ, ఆర్ట్స్-కామర్స్, ఫార్మశీ, న్యాయ కళాశాలల పరిధిలో 190 సంస్థలు సందర్శించగా 850 మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. వీరిలో సైన్స్ కోర్సుల వారికి అత్యధికంగా రూ 13 లక్షలు, ఆర్ట్స్ కోర్సుల వారికి రూ. 7.8 లక్షలు, ఫార్మశీ వారికి రూ 6 లక్షలు, న్యాయ విద్యార్థులకు రూ.4.5 లక్షలు వేతనంగా సాధించారు.

సన్ ఫ్లవర్ స్కూల్ అభాగ్యుల ఆశ్రయానికి స్థలం కొరత

విశాలాంధ్ర - మధురవాడ: విభిన్న దివ్యాంగులు, అనాధలు తదితర అభాగ్యులకు శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దుతున్న సన్ ఫ్లవర్ స్కూల్ చాలీచాలని అద్దె భవనంలో మగ్గుతుందని, సరిపడా స్వంత స్థలం సమకూర్చడంలో అటు ప్రభుత్వం ఇటు దాతలు సహకరించాలని సన్ ఫ్లవర్ స్కూల్ సంక్షేమ సొసైటీ వ్యవస్థాపకులు ఎంఎస్.కుమారి కోరారు. శనివారం నగరంలోని వీజేఎఫ్‌లో మధురవాడ వూడా కాలనీలో గలప్రధాన సంస్థ తరపున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమ సంస్థ 1986లో స్థాపించామని, ప్రత్యేక బోధనలో భాగంగా విభిన్న దివ్యాంగులకు, చదువులో వెనుకబడిన, మధ్యలో చదువు మానిన వారికి కేంద్ర మానవ వనరుల అభివృద్ది మంత్రి సంస్థ న్యూఢిల్లీ వారి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ ద్వారా 3,5,8,10 తరగతులలో శిక్షణ ఇస్తున్నామన్నారు. తమ సంస్థకు 2020లో స్టడీ సెంటర్‌గా గుర్తింపునిచ్చారని, విద్యార్థులకు పలు స్వయం ఉపాధి రంగాలలో శిక్షణనిస్తున్నా మన్నారు. స్వంత స్థలం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసామని కలెక్టర్ల సహకారంతో రెండు సార్లు కనీస ధరకు స్థలం మంజూరైనా అది కాగితాలకే పరిమితమైందని, చేతికి రాలే దని తెలిపారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు, దాతలు సహకరించి తమ సంస్థలకు స్థల సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ స్కూల్ ప్రిన్సిపల్ కే.వి.కృష్ణవేణి, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త యం.వి.రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రముఖుల మద్దతు కూడగట్టే పనిలో గుంటూరు

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విశాఖ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఏపీ గిడ్డంగుల శాఖ మాజీ డైరెక్టర్ గుంటూరు వెంకట నరసింహారావు ప్రముఖుల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నగరంలో రాజకీయంగా, సామాజికంగా, వృత్తిపరంగా పలుకుబడి గల ప్రముఖులను కలిసి వచ్చే ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం పెందుర్తి మాజీ ఎమ్మెల్యే మానం ఆంజనేయులును కలిసి మద్దతు కోరారు. రాజకీయంగా తన లక్ష్యాన్ని, పెందుర్తి అభివృద్ధికి తాను చేపట్ట బోయే పనులను ఆయనకు వివరించారు. దీనిపై ఆంజనేయులు సానుకూలంగా స్పందించినట్లు నరసింహారావు మీడియాకు తెలియజేశారు. అలాగే ప్రముఖ వైద్య నిపుణుడు, పద్మశ్రీ ఆదినారా యణరావును కలిసి వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందడమే లక్ష్యంగా తన రాజకీయం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దీనికోసం నాయకులు, పార్టీ నేతలు, మేధావులు, నిపుణులను కలిసి మద్దతు కోరుతానని వెల్లడించారు.

స్వర్ణ కవచ అలంకరణలో సింహాద్రి అప్పన్న

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి సమక్షంలో 4వ రోజు దిగ్విజయంగా స్వామి వారి సుదర్శన నరసింహ మహా యజ్ఞం జరిగింది. భక్తులు యజ్ఞంలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. యజ్ఞంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, మాజీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, అన్నవరం ఈఓ కె.రామచంద్ర మోహన్ దంపతులు, సుధా గజపతి పూర్ణహుతిలో పాల్గొన్నారు. భక్తులకు గోత్రనామాలతో పూజలు జరిపించి వారికి యజ్ఞ ప్రసాదం, భోజన సదుపాయం కల్పించారు. అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు దశమంతుల రామలక్ష్మి, ఆశ కుమారి, దినేష్ రాజు, సంపంగి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లలో జీవీఎంసీ నిమగ్నం

లక్ష్యం రూ.450 కోట్లు
మార్చి 30 నాటికి వసూళ్లు రూ.435.47 కోట్లు
నేడు ఆఖరి రోజు
అన్ని కేంద్రాలు అందుబాటులో

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీలో పన్నులు వసూళ్ల కోసం అధికారులు, సిబ్బంది తీవ్రంగానే శ్రమిస్తున్నారు. మార్చి 31 గడువు రేపటితో ముగియనున్న నేపథ్యంలో గత వారం రోజులుగా ప్రత్యేక వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేశారు. రెవెన్యూ విభాగంతో పాటు ప్రజా ఆరోగ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, నీటి సరఫరా విభాగం, అన్ని విభాగాల్లో ఉన్న అధికారులను, సిబ్బందిని జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ పన్నులు వసూళ్లపైన పనిచేయాలని నిర్దేశించడంతో అందరూ సెలవు రోజులు అయినప్పటికీ ఇంటింటికి వెళ్లి ఆస్తి పన్ను వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న 554 సచివాలయాల సిబ్బందితోపాటు జీవీఎంసీలో ఉన్న వేలాది మంది ఉద్యోగులంతా పన్నుల వసూళ్లపైనే పడ్డారు. క్షణం తీరిక లేకుండా వసూలు పక్కనే కేంద్రీకరించారు. జీవీఎంసీ పరిధిలో మొత్తం 5,75,730 ఇంటి పన్నులు ఉండగా, ఖాళీ స్థలం పన్నులు మరో 37,800 ఉన్నాయి. వీటి ద్వారా 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.450 కోట్లు పన్నులు వసూళ్లు లక్ష్యంగా నిర్ధారించుకున్నారు. అయితే శనివారం మార్చి 30వ తేదీ నాటికి రూ.435.47 కోట్లు పన్నులు వసూలు అయ్యాయి. గత ఏడాది 2022 - 23 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 421 కోట్లు పనులు వసూలయ్యాయి. గత ఏడాది కన్నా ఈ ఏడాది పన్నులు వసూలు భారీగా పెరగడానికి కారణం వడ్డీ మాఫీ కావడంతో అనేకమంది పన్ను బకాయిదారులు ఒకేసారి చెల్లింపులకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. ఆదివారం 31వ తేదీ అర్ధరాత్రి వరకు గడువు ఉండడంతో ఒక్కరోజే రూ.10 కోట్లకు పైగా వసూలు చేయడానికి జీవీఎంసీ అధికార యంత్రాంగం ఇంటి ఇంటికి వెళ్లి పన్ను చెల్లింపు కోసం తీవ్రంగానే శ్రమిస్తుంది. ఆదివారం అయినప్పటికీ వసూళ్ల కేంద్రాలను తెరిచి ఉంచి పన్ను చెల్లింపుదారులకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. అన్ని జోన్లలో జోనల్ కమిషనర్ల సారథ్యంలో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ప్రజా ఆరోగ్యంతో పాటు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, వార్డుల్లో, వీధుల్లో తిరుగుతూ జల్లెడ పడుతూ పన్నులు చెల్లించాలని అందరిని తీవ్రంగానే ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. అనేక సంస్థల నుండి వసూలు కాకుండా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న బకాయిలను సైతం వసూళ్లకు అధికారులు తీవ్రంగానే కృషి చేస్తున్నారు.

జోన్ 5లో:

జోన్ 5 పరిధిలో 45వ వార్డు తాటిచెట్లపాలెంలో ఉన్న 5 సచివాలయాలు పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారి విజయకుమార్ సారథ్యంలో ప్రతి ఇంటిని తనిఖీ చేసి ఇంటి పన్ను చెల్లింపు పై ఆరా తీశారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న రైల్వే నుండి రావాల్సిన 52 లక్షల పన్నుతోపాటు మరో మూడున్నర లక్షలు వివిధ ఇంటి పన్నుల ద్వారా వసూలు చేశారు. అనేక మురికివాడ ప్రాంతాల్లో కూడా పన్నులు వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తీవ్రంగానే శ్రమిస్తున్నారు.

45వ వార్డు సింగాలమ్మ కాలనీ మురికివాడలో ఇంటి పన్నులు వసూళ్లపై ఆరా తీస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి, సచివాలయం సిబ్బంది

ఇంటింటి ప్రచారంలో ఆడారి ఆనంద్

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 89, 91వ వార్డు పాత గోపాలపట్నంలో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు, అయితంశెట్టి కోటేశ్వరరావు, గోపి, దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో వైసీపీ విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తపాలెం, ఆదర్శ నగర్, సంతోష్ నగర్, పాత గోపాలపట్నం ఇంటింట ప్రచారం అనంతరం రోడ్డు షో చేశారు. ఈ మేరకు ప్రజలు కొంతసేపు ముచ్చటించారు. రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అలాగే విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్సే రెహమాన్, వైసీపీ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, రాష్ట్ర విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణ కుమారి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ కోరుబిల్లి సురేష్, 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు పాల్గొన్నారు.

86వ వార్డులో లేళ్ళ పర్యటన

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: వార్డు పరిధిలో గల రాసాలమ్మ కాలనీలో కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు శనివారం పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. నీటి కుళాయిలు సమయం తక్కువగా వుండడం వలన తీవ్ర ఇబ్బంది పడుతున్నామని నీటి కుళాయిలు ఇచ్చే సమయాన్ని పెంచాలని, వీధి లైట్లు లేక ఇబ్బంది పడుతున్నామని ప్రజలు కార్పొరేటర్ లేళ్ల దృష్టికి తీసుకు వెళ్లారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కర్రీ ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బొడ్డ రమణ, రాజాన నాయుడు, రమేష్, వెంకటేష్, కరేడ్ల రాము, గ్రామ నాయకులు ఒమ్మి అప్పలనాయుడు, సింహాద్రి, గణపతి, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

అమర్నాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - గాజువాక: స్థానిక చెట్టివానిపాలెంలో ఏర్పాటు చేసిన గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ ఎన్నికల ప్రధాన కార్యాలయాన్ని ఆ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బలిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది జనసేన పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు వైవి సుబ్బారెడ్డి, మంత్రి అమర్నాథ్ సమక్షంలో వైసీపీలో చేరారు. వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి చాలామంది వైసీపీలో చేరుతున్నారని, వీరి సంఖ్య మరింతగా పెరగనుందని చెప్పారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేసినంత అభివృద్ధి మరి ఇతర ముఖ్యమంత్రి చేయలేదని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డిని రెండవసారి కూడా ముఖ్యమంత్రి చేయాలన్న దీక్షతో రాష్ట్రంలో ప్రజలు ఉన్నారని చెప్పారు. 2019 ఎన్నికల్లో తిప్పల నాగిరెడ్డిని ఏ విధంగా గెలిపించారో అంతకు రెట్టింపు మెజార్టీతో అమర్నాథ్‌ను కూడా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అమర్నాథ్ విజయం సాధిస్తే గాజువాకలో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు, అలాగే దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య, గాజువాక మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజా, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉరుకూటి అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్ రెడ్డి, వంశి రెడ్డి, కార్పొరేటర్, గాజువాక నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఉరుకూటి రామచంద్రరావు, ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్, దామా సుబ్బారావు, రొంగలి జగన్నాథం, రెడ్డి జగన్నాథం, పల్ల చినతల్లి, భోగాది సన్నీ, ఇమ్రాన్, రజనా రామారావు, మహాలక్ష్మి నాయుడు, బోని శివరామ కృష్ణ, ఈగలపాటి యువశ్రీ, కొయ్య భారతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మన పోలింగ్ బూత్ - మన ఓటు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఓటర్లను మరింత చైతన్యవంతం చేసేందుకు, వారి పోలింగ్ బూత్, ఇతర వివరాలు తెలియజేసేందుకు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద లేదా జన సాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మన పోలింగ్ బూత్ - మన ఓటు అనే పేరుతో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లిఖార్జున శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఎల్వోలు (బూత్ లెవెల్ అధికారులు) అందుబాటులో ఉంటారని, ఓటర్లకు అన్ని రకాల వివరాలు తెలియజేస్తారని చెప్పారు. ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని తద్వారా ఓటింగ్ శాతం పెంపుదలకు సహకరించాలని సూచించారు.

జగన్ పాలనలో అంధకారంలో దళిత యువత

- విశాఖ టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎం.భరత్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్రవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులపై టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి ముతుకుమిల్లి భరత్ ధ్వజమెత్తారు. పౌర గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన మాల మహానాడు దళిత సేన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. గత ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న దళిత వ్యతిరేక విధానాలపై గళం ఎత్తారు. రాజ్యాంగబద్ధంగా దళితుల సంక్షేమం కోసం అమలు చేయాల్సిన పథకాలను రద్దుచేసి నిరుద్యోగ దళిత యువత భవిష్యత్తు ను అంధకారంలోకి నెట్టిన అంశాలపై ప్రస్తావించారు. రాజ్యాంగబద్ధంగా బడ్జెట్లో దళితుల జనాభా దామాషా ప్రకారం కేటాయించబడిన ఉపప్రణాళిక నిధుల దారి మళ్లింపు సరి కాదన్నారు. దళితులకు రక్షణ కవచంగా రూపొందించబడిన ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989ని నీరు కారుస్తూ ఆ చట్టానికి 41 నోటీస్ ఇచ్చి స్టేషన్‌లోనే బెయిల్ మంజూరు చేయడం వైసిపి పాలకుల కుట్రపూరిత రాజకీయం అని విశాఖ తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు గండి బాబ్జి విమర్శించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన విదేశీ విద్య విధానం యొక్క పేరును మార్చి తన పేరుతో ఆ పథకాన్ని ప్రకటించడం అంబేద్కర్ అవమానించడమేనని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పాల్తేటి పెంటారావు అన్నారు. మాల మహానాడు మహిళా ప్రతినిధి నక్కెళ్ళ నాగమణి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమికి పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత అప్పారావు, గోక సురేష్, విజ్జు, శ్రీహరి, దుంబరి రామారావు, ధోని అప్పారావు, పుచ్చ కామేశ్వరరావు, బంగారు సత్యవాణి, పూడికల రాజు, పట్టా ఈశ్వరరావు, గొల్ల సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

గాజువాక జోనల్ పరిధిలో మూడున్నర కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూళ్ళు

విశాలాంధ్ర - గాజువాక: గాజువాక జోనల్ పరిధిలో మూడున్నర కోట్ల అత్యధిక ఆస్తిపన్ను జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయం పరిధిలో రికార్డు స్థాయిలో మూడున్నర కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూలు చేశారు. గాజువాక జోన్ జోనల్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు పర్యవేక్షణలో గాజువాక జోనల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారా యణ, రెవిన్యూ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రెడ్డి మోహన్, సుభాన్, శివ సిబ్బంది మార్చి 2024 సంబంధించిన ఆస్తి పన్నును ఒక్కరోజులోనే మూడున్నర కోట్ల రూపాయలను వసూలు చేసి రికార్డును సృష్టించారు. జీవీఎంసీ జోన్ 6 పరిధిలోనున్న వివిధ సంస్థలు , వగైరా, షాపింగ్ మాల్స్ తదితరులు నుంచి పెద్ద ఎత్తున ఆస్తి పన్నును వసూలు చేసి కట్టించుకున్నారు. గాజువాక జోనల్ కమిషనర్ బి. సన్యాసినాయుడు గాజువాక జోనల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారాయణ, రెవిన్యూ అధికారి శ్రీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెడ్డి మోహన్, సుభాన్, శివ లను అభినందించారు. అందజేశారు.

ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి: ఆర్డీఓ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ నిర్వహణను సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు తగిన ప్రణాళికలు రచించుకొని ముందుకు సాగాలని సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ అధికారి జిల్లా అధికా రులకు సూచించారు. జిల్లాలోని వివిధ నోడల్ అధికారులతో శనివారం ఉదయం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఆయన సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేన్ పవర్ మేనేజ్మెంట్, మెటీరియల్ మేనేజ్మెంట్, ఈవీఎంల మేనేజ్మెంట్ తదితర ప్రక్రియల్లో చురుగ్గా ఉండా లని, ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 04వ తేదీన తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ జరుగుతుందని, 5,6, 7వ తేదీల్లో సిబ్బంది కేటాయింపు జరుగుతుందని పేర్కొ న్నారు. ఏప్రిల్ 10, 12వ తేదీల్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్త యిన ఎన్నికల సిబ్బందికి తొలి విడత శిక్షణ కూడా మొదలవు తుం దని, కలెక్టరేట్ కాంప్లెక్సులో ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ నిమిత్తం ఏర్పాటు చేసిన అన్ని సెల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని సూచించారు. వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

గాయత్రిలో అస్త్రా 2024

జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ మీట్

ప్రొఫెసర్ ఎవి జోగారావు అస్త్రా 2024 గురించి, రెండు రోజుల జాతీయ స్థాయి మేనేజ్మెంట్ స్టూడెంట్స్ మీట్ లో మేనేజ్ మెంట్ కోర్సులను అందిస్తున్న వివిధ కళాశాలల నుండి విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - విశాఖ సిటీ: గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల రుషికొండ ప్రాంగణంలో జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ స్టూడెంట్స్ మీట్ అస్త్రా 2024ను శనివారం ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా మేనేజ్మెంట్ విద్యార్థుల భారీ సమ్మేళనం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశం నేర్చుకోవడం, నెట్‌వర్కింగ్ ఆవిష్కరణలకు వేదికగా రూపొందించారు. మేనేజ్మెంట్ మీట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఇసాయి ఫార్మాస్యూటికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హెడ్ ఆఫ్ సైట్ లొకేషన్ డా. గిరీష్ దీక్షిత్ మాట్లాడుతూ ఫార్మాస్యూటికల్ పరిశ్రమ యొక్క గతిశీలత విజయానికి కీలకమైన నిర్వహణ వ్యూహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిశ్రమలో తన అనుభవం ప్రయాణం నుండి ఉదాహరణలను ఉటంకిస్తూ విజయవంతమైన వృత్తిపరమైన ప్రయాణం కోసం క్రమశిక్షణ మానసిక ఆరోగ్యం శాంతి యొక్క ప్రాముఖ్యత వివరించారు. గాయత్రీ విద్యా పరిషత్ సభ్యులు ప్రొఫెసర్ పి.వి.శర్మ, మేనేజ్ మెంట్ ఎడ్యుకేషన్ లో అకడమిక్ ఎక్సలెన్సు పెంపొందించడం, భవిష్యత్తు నాయకులను ప్రోత్సహించడంలో సంస్థ యొక్క నిబద్ధతను హైలైట్ చేశారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. రజిని, ఎంబీఏ విభాగ హెచ్ఓడీ డాక్టర్ కె.ఎస్. బోస్, కో కన్వీనర్లు బీబీఏ హెచ్ఓడీ ప్రొ.పి.వి. మోహిని, ఎంహెచ్ ఆర్ఎం హెచ్ఓడీ

భీమిలి కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా

పంచకర్ల నాగ సందీప్‌కి టికెట్ కేటాయించాలి

విశాలాంధ్ర - ఆనందపురం: భీమిలి కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా పంచకర్ల నాగ సందీప్‌కి టికెట్ కేటాయించాలిలని జనసేన ఆనందపురం మండలం ఉపాధ్యక్షులు శివకృష్ణ తాడివాడ అన్నారు. టికెట్ ఇవ్వకపోతే.. ఎందుకోసం ఇవ్వలేదు అనే వివరణ ఇవ్వాలని అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో యువత వస్తే సమాజానికి మంచితో పాటు.. బలమైన మార్పు జరుగుతోందని చెప్పి 2019లో మీరు నిలబెట్టిన అభ్యర్థి, ఆ అసెంబ్లీ ఎలక్షన్లో భీమిలికి పంచకర్ల నాగ సందీప్ ని, భీమిలి ప్రజలు ఆశీర్వదించి 25 వేల ఓట్లు వేసారని, ఆ రోజు నుండి ఈరోజు వరకు భీమిలి నియోజకవర్గంలో అధికార పక్షంలో ఉన్నటువంటి వైసిపి ప్రభుత్వం చేసిన అక్రమాలను, అవినీతిని, ఎండగడుతూ సుదీర్ఘకాలంగా ఉన్న ఎన్నో సమస్యలపై గళం ఎత్తి కేవలం ప్రజా పోరాటాల వల్ల తనపై అధికార పార్టీ నాయకులు18 కేసులు పెట్టి ఎంత ఇబ్బంది పెట్టినా, వాటిని ఎదుర్కొని తన కుటుంబాన్ని సైతం దూరం పెట్టి, తన సమయాన్ని అంతటినీ భీమిలి ప్రజల కోసం పణంగా పెట్టి అహర్నిశలు కృషి చేశారన్నారు. 8500 క్రియాశీలక సభ్యులతో, భీమిలిలో ఉన్నటువంటి 03 మండలాల, మండల అధ్యక్షులతో, 9 వార్డు అధ్యక్షులతో, పంచాయతీల్లో ఉన్నటువంటి గ్రామ ప్రెసిడెంట్లు, మండల కమిటీలు, బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీలతో కలిపి సుమారుగా 450 మంది కమిటీ సభ్యులతో ఎన్నికలకు సిద్ధం చేసుకుని, భీమిలి ప్రజల ఆశీస్సులు పొంది గడప గడపకి జనసేన జెండా, గాజు గ్లాసు గుర్తును ప్రజల్లోకి తీసుకొని వెళ్లి, ప్రజల్లో మమేకమైన ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న గొప్ప నాయకుడు సందీప్ పంచకర్లకు టికెట్ ఇవ్వాలన్నారు. ఒకవేళ గాని ఏ కారణం చేత ఈ టికెట్ విషయమై వివరణ ఇవ్వకపోతే, నాతో పాటు మండలంలో చాలామంది నాయకులు, జనసేన పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలాగే ఇండిపెండెంట్ క్యాండిడేట్లుగా భీమిలి అసెంబ్లీ బరిలో దిగడానికి కూడా వెనకాడమని తెలియజేయడం జరుగుతుంది.

విస్తృతంగా ఇంటింటికి ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి

విశాలాంధ్ర - గాజువాక: గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం, దేశంలోనే అప్పుల్లో అగ్రగామిగా నిలిచిందని, ముఖ్యమంత్రి తన గొప్పల కోసం ఆంధ్రప్రదేశ్ను అప్పులపాలు చేశారని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం 69వ వార్డు టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో 'ఇంటింటికి తెలుగుదేశం పార్టీ' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. వార్డులో ప్రజలు మహిళలు పల్లాకు మంగళ హారతులు, తమ సంఘీభావం తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ జనసేన మరియు బిజెపి ఇన్చార్జులు కోన తాతారావు, కరణం రెడ్డి నర్సింగరావు, కార్పొరేటర్లు బొండా జగన్, పల్లా శ్రీనివాసరావు, జనసేన నాయకులు. కరణం. కనకారావు, 69వ వార్డు టిడిపి ఇన్చార్జ్ అక్కిరెడ్డి శ్రీనివాసరావు, 69 వ వార్డు జనసేన ఇన్చార్జ్ సంద్రాన భాస్కరరావు, 69 వ వార్డు బిజెపి ఇన్చార్జ్ బి. శ్రీనివాస్, వార్డు మహిళా నాయకురాలు ఎర్ర మధులత, మొక శాలిని, చెరుకూరు నాగేశ్వరరావు, గొమాడ వాసు, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వీవీఎస్ వర్మ, ఐ టీడీపీ నాయకురాలు ఉషారాణి, జ్యోతి భార్గవి తదితరులు పాల్గొన్నారు,

ఘనంగా క్రీస్తు పునరుద్ధానం ర్యాలీ

విశాలాంధ్ర - ఆనందపురం: స్థానిక వేములవలస కూడలిలో ఆనందపురం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఈస్టర్‌ను పురస్కరించుకుని, మండలంలోని ఉన్న క్రైస్తవ పెద్దలు, విశ్వాసులు, అందరు కలిసి పెద్ద ఎత్తున క్రీస్తు లేచి ఉన్నాడని సందేశముతో, నినాదాలతో, ప్లే కార్డులు, జెండాలు ప్రదర్శిస్తూ, శాంతి ర్యాలీ జరిపారు. దేశ, రాష్ట్ర, ప్రజల శాంతి సమాధానాలతో ఐక్యత కలిగి కలిగి ఉండాలని, ఆయురారోగ్యముతో వర్ధిల్లాలని, ప్రార్థనలు జరిపారు. ఇందులో భాగంగా ప్రతి ఏటా జరుగుతున్న రన్ ఫర్ జీజస్ అని కార్యక్రమానికి ప్రముఖ ఆరాధన టీవీ పిలుపుమేరకు ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన క్రైస్తవ నాయకులు రెవరెండ్ గరికిముక్కల పాల్ విక్టర్ ర్యాలీలో సందేశం ఇస్తూ, క్రీస్తు మానవుల పాప, పరిహారం గా సిలువ యాగం అయ్యారని,ఆయన మూడవ దినమా ఆయన చెప్పినట్లే, తిరిగి లేచారని, ఆ దినాన్ని ఈస్టర్ పండుగ ప్రపంచ క్రైస్తవ జనాంగం శాంతి సమాధానాలతో జరుపుకుంటారని ఈ సందర్భంగా తెలిపారు. సుమారు 300 మంది మండలన క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా ఎస్వీ పిడి ప్రభాకర్, మండల అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, సెక్రటరీ ఆనందరావు, హనుకు, శాంతిరాజు బొత్స డేవిడ్ గౌరవాధ్యక్షులు ముదపాక అబ్రహం అడ్వైజర్లు మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు జంగం జోషి, కాదా పద్మ కుమార్, ప్రశాంత్ కుమారులు, జాన్ మోజస్, పాల్, పీటర్, డేవిడ్ రాజు, ప్రసాదరాజు, దున్న అబ్రహం, శ్యాంబాబు, మహిళలు మినీ గ్లోరీ, గ్లోరీ పుష్ప, శారా, తదితరులు పాల్గొన్నారు.

ధర్మశ్రీతో కదిలిన కోటవీధి జన ప్రభంజనం

విశాలాంధ్ర - చోడవరం : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో పోలవరం పట్టణంలో రోజురోజుకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వైభవం ప్రచారంలో వందలాదిగా యువత మహిళలు స్వచ్చందంగా పాల్గొంటూ మేమున్నామంటూ భరోసా ఇస్తున్నారు. వైయస్సార్ పేరు చెబితే ఉత్సాహంతో ఉరకలేసే జనం.. జగన్మోహన్ రెడ్డి అంటే వీరికి ప్రాణం.. వీరికి వైఎస్ఆర్సిపి అంటే ఎక్కడలేని అభిమానం.. ఈ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి ఓటు అనే ఆయుధంతో సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చోడవరం కోటవీధి పరిసర ప్రాంతాల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థి శ్రీ కరణం ధర్మశ్రీ ప్రచారం నిర్వహించారు. సాధారణంగా ఎన్నికల ప్రచారంలో పురుషులు ఎక్కువగా కనిపిస్తూ ఉంటారు. కానీ ఈరోజు జరుగుతున్న ఈ ప్రచార కార్యక్రమంలో కని- విని ఎరుగని రీతిలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనడం అందరిని ఆశ్చర్యపరచడమే కాకుండా వైఎస్ఆర్ సీపీ మహిళా శక్తి ఏమిటో చూపించారు. అత్యంత కొలహలంగా జరుగుతున్న ఈ ప్రచారం ఆద్యంతం మహిళలు ధర్మశ్రీ వెంట నడవడంతో పార్టీ క్యాడర్ లో ఉత్సాహం రెట్టింపు అయింది.ధర్మశ్రీ ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్సిపి కరపత్రాన్ని అందజేస్తూ తనకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

టీడీపీ అధ్యక్ష పదవి

బాధ్యతలు స్వీకరించిన గండి బాబ్జి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఇటీవల నూతనంగా విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన గండి బాబ్జి శనివారం సాయంత్రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. టీడిపి నేతలు గండి బాబ్జితో ప్రమాణం చేయించి అధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో టీడీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభారత్ మాట్లాడుతూ టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టిన గండి బాబ్జి కి అభినందనలు తెలియజేశారు. కార్యకర్తలను నిత్యం ప్రోత్సహించే వ్యక్తి గండి బాబ్జి అని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత బాబ్జి కి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుతో పాటు మెజారిటీ ముఖ్యమని, మహిళలు ఎక్కువగా రాజకీయాలలోకి రావాలన్నారు. మాజీ అధ్యక్షులు, గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు అరాచక పాలనను ఎదిరించి నిలబడ్డాం అని, టీడీపీ, జనసేన ,బీజేపీ కూటమి అధికారంలోకి రావడానికి ప్రతిఒక్క టీడీపీ కార్యకర్త కృషి చేయాలని, రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో విశాఖ పార్లమెంట్ స్థానం తోపాటు జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థలలో కూటమి అభ్యర్థుల అత్యధిక మెజారీ తో గెలుస్తారని అశాభావం వ్యక్తం చేశారు. టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ తనను విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు చంద్రబాబు, లోకేష్‌లకు ధన్యవాదాలని, నాపై పెట్టిన బాధ్యత కు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందిస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ మంత్రి భీమిలి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు, పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి గణబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలమరశెట్టి శ్రీనివాసరావు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, అనుబంధ సంఘాల అధ్యక్షులు బుడుమూరు గోవింద్, తమ్మిన విజయ్ కుమార్, సర్వసిద్ధి అనంతలక్ష్మి, వలిశెట్టి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మాఫీకి నేడే ఆఖరు

- జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

జీవీఎంసీ ప్రధాన కార్యలయం అన్ని జోనల్ కార్యాలయంలలో గల సౌకర్యం కేంద్రాలు తేది 31.03.2024 ఆదివారం ఉ.గం.7.00ల నుండి రాత్రి గం.11.00ల వరకు పని చేస్తాయన్నారు. ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు వడ్డీ మాఫీతో ఒకేసారి చెల్లింపునకు ఒక రోజు మాత్రమే గడువు వున్నందున ఈ సదావకాశన్ని ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపుదారులు వినియోగించుకోవాలని కమీషనర్ విజ్ఞప్తి చేసారు.

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జీవీఎంసీ పరిధిలోని ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మాఫీ మార్చి 31వ తేది (ఆదివారం)తో ముగుస్తుందని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి 2023-24 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఆస్తి, ఖాళీ స్థలాలపై మొత్తం పన్నులను బకాయిలతో 2024 మార్చి 31వ తేదిలోగా ఒకేసారి చెల్లించిన యెడల వాటిపై విధించిన వడ్డీని మాఫీ పొందవచ్చునని కమిషనర్ తెలిపారు. కావున విశాఖ నగర పరిధిలోని ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశం నేటితో గడువు పూర్తి అగుతుందని కమిషనర్ తెలియజేశారు. ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుదారులు ఈ క్రింద పొందుపరిచిన పద్ధతులు / మార్గాల ద్వారా ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను చెల్లించవచ్చునన్నారు. జీవీఎంసీ అన్ని సౌకర్యం కేంద్రంలలో నగదు/డి.డి, డెబిట్/క్రెడిట్ కార్డుల ద్వారా ఐ.డి.బి.ఐ బ్యాంకు, సిరిపురం బ్రాంచ్ / ఐ.సి.ఐ.సి.ఐ ద్వారకానగర్ బ్రాంచ్ / పంజాబ్ నేషనల్ బ్యాంకు, మధురావాడ బ్రాంచ్ / యాక్సిస్ బ్యాంకు, రాం నగర్ బ్రాంచ్‌లలో నగదు / డి.డి, డెబిట్ / క్రెడిట్ కార్డుల ద్వారా, వార్డు సచివాలయంలలో నగదు / డి.డి డెబిట్ / క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించవచ్చునన్నారు. ఆస్తి పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం

నేడు ఐపీఎల్ టీ-20 మ్యాచ్

వాహనాలు రాకపోకలు మళ్లింపు

కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేయాలి

ప్రయాణికులకు క్రీడాభిమానులకు నగర పోలీసులు సూచనలు



విశాలాంధ్ర - పీఎం పాలెం: పీఎం పాలెం క్రికెట్ స్టేడియంలో జరుగునున్న ఢిల్లీ క్యాపిటల్స్ - చెన్నై సూపర్ కింగ్స్ ఐపిఎల్ టి-20 క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ప్రజల సౌకర్యం కోసం విశాఖ నగర పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మ్యాచ్ రాత్రి 07 గంటల నుండి 11.30 గంటల వరకు జరగనున్న సందర్భంగా స్టేడియం కెపాసిటీ 28 వేలు మంది హాజరు కానున్నారు. మధురవాడ క్రికెట్ స్టేడియం కు 28 వేల మంది వస్తారు అలాగే వారి వాహనాలు కూడా వేల సంఖ్యలో ఉంటాయని, కాబట్టి మ్యాచ్‌తో సంబంధంలేని వాహనదారులు మధురవాడ క్రికెట్ స్టేడియం వైపు ప్రయాణించకుండా వేరే మార్గాలలో ప్రయాణించమని తెలియజేశారు. శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే బస్సులు, ఇతర కమర్షియల్ వాహనాలు మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి జురాంగ్ జంక్షన్ మీదుగా తిమ్మాపురం చేరి కుడివైపు తిరిగి బీచ్ రోడ్డు గుండా ప్రయాణించి ఋషికొండ, సాగర్ నగర్, జోడుగుళ్లపాలెం మీదుగా వెళ్లాలని, శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే కారులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు మొదలైనవి కార్ షెడ్ ముందు గల పెప్సీ జంక్షన్ గుండా మిధులాపురి కాలనీ మీదుగా ఎం వివి సిటీ వెనుకగా వెళ్లి, లా కాలేజీ రోడ్డు మీదగా జాతీయ రహదారి -16 చేరుకుని నగరంలోకి వెళ్లాలని సూచించారు. లా కాలేజ్ రోడ్డు నుండి పనోరమ హిల్స్ మీదుగా, ఋషికొండ మీదుగా నగరంలోకి వెళ్ళవచ్చునన్నారు. విశాఖపట్నం నగరంలో నుండి ఆనందపురం, విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్ళు బస్సులు ఇతర కమర్షియల్ వాహనములు హనుమంతవాక నుండి ఎడమవైపు తిరిగి ఆరిలోవ బిఆర్‌టిఎస్ రోడ్డులో వెళ్లి అడవివరం వద్ద కుడివైపు తిరిగి ఆనందపురం మీదుగా వెళ్లాలని, విశాఖపట్నం నగరంలో నుండి ఆనందపురం, విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్ళు కార్లు, ద్విచక్ర వాహనాలు ఆటోలు మొదలైనవి హనుమంతవాక జంక్షన్ నుండి ఎడమవైపు తిరిగి అడవివరం మీదుగా ఆనందపురం వెళ్ళవచ్చు లేదా హనుమంతవాక జంక్షన్ లేదా విశాఖ వ్యాలీ జంక్షన్ లేదా ఎండాడ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి బీచ్ రోడ్ గుండా వెళ్ళి తిమ్మాపురం వద్ద ఎడమవైపు తిరిగి మారికవలస వద్ద జాతీయ రహదారి చేరుకోవచ్చునని తెలిపారు. మ్యాచ్ ను తిలకించేందుకు వచ్చిన శ్రీకాకుళం, విజయ నగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే ఆర్టీసీ స్పెషల్ బస్సులు మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి తిమ్మాపురం రోడ్డు మీదుగా వచ్చి జురాంగ్ జంక్షన్ వద్ద కుడివైపుకు తిరిగి లా కాలేజ్ వద్దకు చేరుకుని పార్కింగ్ చేయవలెను. పత్రికా విలేకరులు తమ వాహనాలను తమకు కేటాయించిన గేట్ .10, 11 (శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద) పార్కింగ్ స్థలమునకు కార్ షెడ్ మీదుగా చేరుకొని పార్కింగ్ చేసుకోవలెను. మ్యాచ్ అనంతరం సాంకేతిక కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకున్న వాహనదారులు తిరిగి వెళ్ళేటప్పుడు విజేత సూపర్ మార్కెట్, కార్ షెడ్ మీదుగా ప్రయాణించాలని ట్రాఫిక్ పోలీసులు తెలియజేశారు.

వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర - చోడవరం : టిడిపి జనసేన పార్టీ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి రోజురోజుకి వలసలు శనివారం చోడవరం మండలం అద్దూరుగ్రామం నుంచి టీడీపి , జనసేన పార్టీ నుంచి వైఎస్సార్సీపీ పార్టీ లోకి 40 కుటుంబాల వారు చేరారు. చేరిన వారిలో ఎలమంచిలి పెద్ద రమణ, ఎలమంచిలి చిన్న రమణ, ఎలమంచిలి సన్నీ బాబు, బొడ్డేటి హరీష్, జోగా వెంకటరమణ ,సానబోయిన మహాలక్ష్మి నాయుడు ,నమ్మి రమణ ,పోరా అప్పలనాయుడు , శరగడం కాశి ,సానబోయిన నాయుడు, మామిడి చిన్న దాలినాయుడు, శ్రీను ,నాయుడు తదితరులు ఉన్నారు. వారిని శాసన సభ్యులు , చోడవరం వైసీపీ అభ్యర్థి కరణం ధర్మ శ్రీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా వైఎస్సార్సీపీ పార్టీ కండువా కప్పి అభినందించారు. రానున్న ఎన్నికల్లో చోడవరం నియోజవర్గంలో మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయదుందుభి మోగించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిమ్మునాయుడు, బోరా రమేష్, ఎలమంచిలి శ్రీను తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.